## ఘనంగా ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



**కందుకూరు టౌన్,ఆగస్టు18,ప్రభాతవార్త:** పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు గురువారం నిర్వహించారు.చైర్మన్ ఉన్నం భాస్కర్‌రావు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది.చిన్నారులు బాలకృష్ణుడు,గోపికల వేషదారణలో పాఠశాల ప్రాంగణం అలరించారు.విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ భాస్కర్‌రావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు,పండుగలు,సాంస్కృతిక కార్యక్రమాల గురించి తెలుసుకుని పాటించే విధంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.పండుగల ఆవశ్యకతను గురించి ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో బాలభాస్కర్,బి.నరేంద్ర,బి.వెంకటేశ్వర్లు,రామారావు,మల్లికార్జునలు,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నాయిబ్రాహ్మణ సంఘం



**కందుకూరు టౌన్,ఆగస్టు18,ప్రభాతవార్త:** నాయిబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసారు.ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.సామాజిక వర్గాన్ని కించపరిచే పదాలపై ప్రభుత్వం నిషేదం విదిస్తూ జీవో జారీ చేయడంపైవారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.సేవా సంఘం ప్రధానకార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు ముఖ్యమంత్రిని కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు.తమ సామాజికవర్గ ఆత్మగౌరవాన్ని నిలబెట్టినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద ్ధవటం యానాదయ్య,జి.రామదాసు,కె.శ్రీదేవి,నందిని తదితరులు హాజరవ్వడం జరిగింది.

## వ్యాపారులపై ప్రభుత్వ వేదింపులు సరికాదు




**కందుకూరు టౌన్,ఆగస్టు18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలు,వ్యాపారులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపట్టిందని టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు.ఎవ్వరూ సరిగా రాష్ట్రంలో పనిచేయలేకపోతున్నారని విమర్శించారు.పారిశ్రామిక వేత్తలను,వ్యాపారులను బెదిరించి వైసీపి నేతలు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్నారని దుయ్యబట్టారు.గురువారం సాయంత్రం పట్టణంలోని 20వ వార్డులో ఇంటూరి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలుచోట్ల వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు.కాగా పట్టణంలో మౌళిక వసతుల కల్పనలో స్థానిక ప్రజా ప్రతినిధులు విఫలమైయ్యారని విమర్శించారు.ఏ వార్డుకు వెళ్లినా అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు,వెలగని వీధి లైట్ల గురించి ప్రజలు ప్రస్తావిస్తున్నారని నాగేశ్వరరావు పేర్కొన్నా రు.క ందుకూరు పట్టణంలో మున్సిపల్ అధికారులు ఫాగింగ్ నిర్వహించకపోవడంతో దోమలు పెరిగి జనం వా ్యధులతో అల్లాడిపోతున్నాని పేర్కొన్నారు.మరోవైపు ఆస్తి పన్నులు విపరీతంగా పెంచి మున్సిపల్ అధికారులు మౌళికవసతులు కల్పించలేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు,బెజవాడ ప్రసాద్,మోషే,మోదడు గు వెంకటేశ్వర్లు,పలువురు 20వ వార్డుకు చెందిన టిడిపి నేతలు హాజరైయ్యారు.

## ఉపాధ్యాయుల వేదింపులను విరమించాలి

**కందుకూరు టౌన్,ఆగస్టు18,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్షసాధింపు చేపట్టిందని రాయలసీమ గ్రాడ్యుయేట్స్ అభ్యర్ధి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆరోపించారు.హాజరు పేరుతో వారిని వేదిస్తున్నట్లు చెప్పారు.ఈ వేదింపులు తట్టుకోలేక సర్వర్లతో వేగలేక ఉపాధ్యాయులు అల్లాడిపోతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం ఉపాధ్యాయులను అణిచివేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే ఈ పద్ధతి విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## 20న రైతులతో సమావేశం

**కందుకూరు టౌన్,ఆగస్టు18,ప్రభాతవార్త:** ఈ నెల 20న చుక్కల భూముల క్రమబద్దీకరణ కొరకు రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తహ శీల్దార్ సీతారామయ్య తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు 20 ఉదయం 10:30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.రైతులందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## జామియా(జుమ్మా)మసీదు భూములు సర్వే చేయండి

**నెల్లూరుటౌన్,ఆగస్టు 18 ప్రభాతవార్త:** నెల్లూరు నగరం పరమేశ్వరీనగర్‌లోని జామియా(జుమ్మా)భూముల పరిరక్షణకు త్వరిగతిన సర్వే చేపట్టి అన్యాక్రాంతం కాకుండా భూమి చుట్టు హద్దులు,రక్షణ గోడను నిర్మించాలని జిల్లా రెవెన్యూ,జిల్లా వక్ఫ్అధికారిణి నారాయణమ్మ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ఈభూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని కోరుతూ వక్ఫ్ఆస్తుల పరిరక్షణ కమిటీ బుధవారం జిల్లా కలెక్ట రేట్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.నెల్లూరు నగరంలో అతిపూరతన కాలంనాటి జామీయ మసీదు ఆస్థులు పూర్తి హక్కుల కోసం ఓమహిళ వక్ఫ్‌బోర్డు అధికారులను కోరి ఉన్నారు.ఈమె 1998లో మసీదు భూమి పరమేశ్వరీ వాకర్స్ రోడ్డు నెల్లూరులోని సర్వేనెంబర్ 117,117/2118,119,120,120/2 తదితర సర్వే నెంబర్లలో 13.30 ఎకరాలు భూమి ఇతరులకు విక్రయించినట్లు ఈభూమిని 2015లో కూడా ప్లాట్‌లగా విభజించి లీజుకు ఇచ్చి ఉందని షుమారు 100కోట్ల విలువగల జామీయ మసీదు భూమిని రక్షించాల్సి ందిగా పరిరక్షణ కమిటీ అధికారులకు ఇప్పటికే పలుమార్లు వినతి పత్రాలు అందజేసి ఉన్నారు.ఈనేపథ్యంలో జిల్లా అధికారులు జామియా మసీదు ఆస్థులతో పాటు జిల్లాలోని వక్ఫ్‌భోర్డు ఆస్తులను పూర్తిస్థాయిలో సంరక్షించేందుకు చర్యలు చేపడుతున్నారు.జిల్లా వ్యాప్తంగా అన్యాక్రాంతం అయిఉన్న ఆస్థులను స్వాదీన పరుచుకుని వక్ఫ్ ఆస్థులను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

## కావలి వాసికి 60 లక్షలు మోసగించిన సూర్య కంపెనీ

**కావలి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** కావలి పట్టణ వాయునందన ప్రెస్ వీధిలో నివసిస్తున్న ఆకుల శ్రీకాంత్‌కు మహారాష్ట్ర పూణెకు చెందిన సూర్య ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ రవీందర్‌గాండ్ 60 లక్షల రూపాయలు మోసగించినట్లు గురువారం కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడు శ్రీకాంత్ ఫిర్యాదు చేసినట్లు సర్కిల్ ఇన్స్ పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్ తెలిపారు. దినపత్రికలో వచ్చిన పబ్లిసిటీ చూసి పూణెకు చెందిన మెజర్స్ సూర్య ఇంటర్నేషనల్ కంపెనీతో ఆన్‌లైన్‌లో కావలి వాసి ఆకుల శ్రీకాంత్ సంప్రదించారని సిఐ తెలిపారు. ఈ కంపెనీతో వ్యాపార లావాదేవీలు కుదుర్చుకునేందుకు డైరెక్టర్ రవీందర్‌గాండ్‌తో మాట్లాడారన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు సంబంధించి ఎల్‌ఇడి లైట్లు, ఎల్‌ఇడి వీధి లైట్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి స్టాకిస్ట్ డీలర్‌గా తీసుకునేందుకు పలు దఫాలుగా 60 లక్షల రూపాయలు రవీందర్‌గాండ్ అకౌంట్‌కు పంపాడన్నారు. అయితే కావలి వాసి ఆకుల శ్రీకాంత్‌కు సరుకు పంపకుండా మాయమాటలు చెప్పి మోసం చేసి 60 లక్షల రూపాయలు తీసుకున్నట్లు బాధితుడి ఫిర్యాదును పురస్కరించుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కావలి వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావు గౌడ్ తెలిపారు.

## ప్రజా ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతంచేయాలి
## సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి డేగా సత్యం



**కావలి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** సిపిఐ రాష్ట్ర 27వ మహాసభలను పురస్కరించుకొని ఈ నెల 26వ తేది నుంచి విశాఖ నగరంలో నిర్వహిస్తున్న ప్రజా ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి డేగా సత్యనారాయణ పిలుపునిచ్చారు. కావలి సిపిఐ కార్యాలయంలో గురువారం మహాసభ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం డేగా సత్యం మాట్లాడారు. 1925 డిసెంబరు 26వ తేదిన ఆవిర్బవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత స్వాతంత్ర ఉద్యమంలో అగ్రభాగాన నిలిచి ప్రత్యేకతను చాటిచెప్పిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు, పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలన్న సంకల్పంతో సిపిఐ పోరాటాలు చేసిందన్నారు. దున్నే వాడిదే భూమి అనే నినాదం దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిందన్నారు. జమీందారి, జాగీర్‌దారి విధానాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఎర్ర జెండా పోరాటం సాగించిందన్నారు. దీంతో కార్మిక, కర్షకులు ఏకమై సిపిఐ బాటలో పయనిస్తున్నారన్నారు. తెలంగాణాలో నిజాం చేస్తున్న దోపిడీని అడ్డుకుంటూ చేసిన పోరాటాలకు ఈ నినాదమే నాంది ప్రస్తావన కల్గించిందన్నారు. నాలుగు వేల మంది కమ్యూనిస్టు కార్యకర్తల బలిదానాలతో 10 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచిందన్నారు. తెలంగాణా నిజాంకు విముక్తి కలిగిందన్నారు. ఇలాంటి ఎన్నో పోరాటాలు కమ్యూనిస్టు పార్టీ చేసిందని గుర్తు చేశారు. ఈ నెల 26వ తేది నుంచి 28వ తేది వరకు విశాఖ నగరంలో సిపిఐ 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. 26వ తేది మధ్యాహ్నం 2 గంటలకు జివియంసి గాంధీ విగ్రహం నుంచి గురజాడ కళాక్షేత్రం వరకు ప్రజా ప్రదర్శన జరుగుతుందన్నారు. సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాలలో కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చేవూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముసునూరులో నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత



**కావలి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** కావలి సమీపంలోని ముసునూరులో విజయ కూల్‌డ్రింక్స్ షాపు యజమాని చిలకపాటి సాధారణ అలియాస్ రమేష్ ఇంటిపై గురువారం కావలి సెబ్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో విమల్ పాన్ మసాలా 544 ప్యాకెట్లు, వివన్ టుబాకో 410 ప్యాకెట్లు, హ్యాన్స్ చాప్ టుబాకో వంద ప్యాకెట్లు పట్టుకున్నట్లు సెబ్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం 1054 గుట్కా, ఖైనీ ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని చిలకపాటి రమేష్‌పై కేసు నమోదు చేసి కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

## పోలీసులు తీరు దారుణం



**వెంకటాచలం ఆగస్టు 18 ప్రభాతవార్త:** న్యాయ కోసం పోలీసు స్టేషన్‌కు వచ్చిన బాదితులపై పోలీసులు దారుణంగా వ్యవహరించి లాఠీలతో తీవ్రంగా గాయపరిచిన బాదితుడను బాజపా నేతలు,కుంచె శ్రీనివాసులు యాదవ్,మిడతల రమేష్,అల్లూరి ప్రసాద్‌నాయడు,నెల్లూరు ప్రభుత్వ అసుపత్రిలో మంగళవారం పరామర్శించారు.మండలంలోని ఎగువమిట్ట గ్రామానికి చెందిన నెల్లూరు చంద్రశేఖర్ స్థల విషయంలో న్యాయం చేయాలని వెంకటాచలం పోలీసులకు పిర్యాదు చేశాడు.బాదితుడకు న్యాయం చేయకపోగా అతనిపై అక్రమ కేసులు బనాయించారని బాదితుడు ఆరోపించారు. న్యాయం చేయలసిన పోలీసులు అదికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యహరించి,పోలీసు స్టేషన్‌లో చంద్రశేఖర్‌ను లాఠీలతో కోట్టి శారీరకంగా హింసిస్తూ ఇబ్బంది పెట్టారరన్నారు.తల్లిదండ్రులు మందు స్టేషన్‌లో పోలీసు జూలం చూపడంతో బాదితుడు తల్లిదండ్రులు బోరన విలపించారు. కుంచె శ్రీనివాసలు మాట్లడుతూ వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో కేవలం అదికార పార్టీ నాయకులకు మాత్రమే పనిచేస్తున్నారన్నారు. ప్రశ్నంచిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయటం,బెదిరించిడం జరుగుతుందన్నారు.న్యాయ చేయలసిన పోలీసులు బాదితులపట్ల ఎస్ఐ,సిఐలు దురుసుగా మాట్లాడటం స్టేషన్‌కు వచ్చే పిర్యాదు దారులను బయబ్రతులకు గురిస్తున్నారని ఆరోపించారు. వెంకటాచలం పోలీసులపై డిజిపి,పిర్యాదు చేస్తామని తెలిపారు.ఈకార్యక్రములో బాజపా కార్యదర్శి అల్లూరి ప్రసాద్‌నాయడు,మిడతల రమేష్,హసనపురం శ్రీనివాసులు పెంచలయ్య గోత్తల నరేష్ పాల్గొన్నారు.

## ప్రవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత ప్రవేశాలు

**అనంతసాగరం,ఆగస్ట్18,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25శాతం ఉచిత ప్రవేశాలు కల్పించినట్లు మండల విద్యాధికారి ఎం.బాలకృష్ణారెడ్డిగురువారం తెలిపారు. ఎస్సీలకు 10శాతం , ఎస్టీలకు నాలుగు శాతం, బిసి, మైనార్టీ, ఒసిలకు ఆరుశాతం, దివ్యాంగులకు 5శాతం సీట్లు కల్పించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు పేద విద్యార్థులకు విద్యాహక్కు చట్టప్రకారం 25శాతం సీట్లు కేటాయించాలని ఆయన తెలిపారు. ఆగస్ట్ 26వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను విధిగా పాటించాలని ఆయన కోరారు. వివరాలు కొరకు మండల విద్యావనరుల కేంద్రంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం



**చేజర్ల, ఆగస్ట్18,ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని చేజర్ల మండల ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి పేర్కొన్నారు. గురువారం మాముడూరులో ఆమె మొక్కలు నాటారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం వలన పర్యావరణం దెబ్బతినిందన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆక్సిజన్‌ను అందించే మొక్కలను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంచి మనసుతో శాసనసభ్యులు ఇచ్చిన సలహాను పాటించి మండలంలో నాటిన మొక్కలన్నింటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎండ్లూరు శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిపై సర్వసభ్య సమావేశం



**సైదాపురం ఆగష్టు 18 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిపై స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి పలుగోటి పెంచలమ్మ అద్యక్షతన ఎంపిడిఒ పురుషోత్తమ్ శివకుమార్ రాపూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నోటి రమణారెడ్డి ఆద్వర ్యంలో ప్రజాప్రతినిదులకు మండల స్థాయి అధికారులకు గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సైదాపురం మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై శాఖల వారిగా సమీక్షించారు.ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు చిత్తులూరు పోలయ్య వైసిపి మండల ఇన్‌చార్జి జనార్దన్‌రాజు .డిప్యూటి తహసిల్దారు విజయలక్ష్మీ,వైస్ ఎంపిపి భాస్కర్‌రావు,కలిచిటి సర్పంచ్ సురేష్‌బాబు ప్రజాప్రతినిదులు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒ శివకుమార్‌కి సన్మానం



**సైదాపురం ఆగష్టు 18 ప్రభాతవార్త:** నూతనంగా ఎంపిడిఒ బాద్యతలు చేపట్టిన పురుషోత్తమ్ శివకుమార్‌ని రాపూరు ఎఎంసి చైర్మన్ నోటి రమణారెడ్డి ఆద్వర్యంలో ప్రజాప్రతినిదులు గురువారం శాలువాకప్పి పూలమాలలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో ఎంపిపి పలుగోటి పెంచలమ్మ వైస్ ఎంపిపి బాస్కర్‌రావు ,మండల వైసిపి ఇన్‌చార్జి చెమిర్తి జనార్దన్‌రాజు,జడ్‌పిటిసి సభ్యులు చిత్తులూరు పోలయ్య,సురేష్‌బాబు,కనుపూరు పార్ధసారధి,తదితరులున్నారు.

## రాష్ట్రాన్ని దోచుకోవడమే జగన్ లక్ష్యం



**చేజర్ల,ఆగస్ట్18,ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచుకుతినడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నాడని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం చేజర్ల మండలం నాగులవెలటూరులో జరిగిన బాదుడేబాదుడు , సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన భార్య, ఇద్దరు కుమార్తెల బాగోగులు లక్ష్యంగా భావించి రాష్ట్రాన్ని జగన్మోహన్‌రెడ్డి దోచుకుంటున్నారన్నారు. ఖనిజసంపద, ఇసుకలను విపరీతంగా అమ్ముకొని దోచుకుంటున్నారన్నారు. రైతుల వ్యతిరేక ప్రభుత్వం వైసిపి అన్నారు. వైకాపా పాలనలో రైతులు ఎప్పుడు లాభపడిన దాఖలాలు లేవన్నారు. ఎరువులు, డీజిల్ ధరలు పెరిగి వ్యవసాయం చేస్తే అమ్ముకునే సమయంలో రైతులు నానా అవస్థలు పడుతున్నా రన్నారు. దళారి వ్యవస్థను తమ ప్రభుత్వం నిర్మూలించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే తిరిగి వైసిపి ప్రభుత్వం దళారీ వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో వర్షాలు ఎక్కువగా పడడం వలన రాష్ట్రానికి అరిష్ఠం కలిగి రైతులు పంటలు పండించుకోలేకపోతున్నా రన్నారు. ప్రభుత్వ దుశ్చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కరోనా కారణంగా కాస్తంత ఆలస్యమైందన్నారు. ఒక్క అవకాశం ఇస్తే చాలని అడిగి ప్రజల్ని ఇబ్బందులకు గురిచేశాడని ఆయన్ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నోరుతెరిస్తే అబద్ధాలే తప్ప నిజాలు మాట్లాడే స్థితిలో లేరన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రస్తుత పాలకవర్గంలో జరుగుతున్న అన్యాయాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్న పథకాలను ఏమేరకు కోల్పోయామో అన్న విషయాన్ని ప్రజలకు వివరించి సభ్యత్వ నమోదును స్వచ్ఛందంగా చేయించాలన్నారు. రానున్న కాలంలో టిడిపి అధికారం చేపట్టడం ఖాయమన్నారు.సభ్యులుగా చేరిన వారికి ఏదైనా ప్రమాదం సంభవిస్తే 2లక్షల రూపాయలు భీమా వర్తిస్తుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావ్, పార్లమెంటరీ నియోజకవర్గ సెక్రటరీ రావి పెంచలరెడ్డి, పారిశ్రామికవేత్త వేలూరి కేశవచౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు రావి లక్ష్మీనరసారెడ్డి, నాయకులు చంద్రా వెంకటసుబ్బానాయుడు, అచ్చాల నారాయణరెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, కొమ్మి సుబ్బానాయుడు, గురజాల నాగభూషణం, సుమన్‌చౌదరి , తిరుపతి, కలువాయి మండల టిడిపి అధ్యక్షుడు గోనుగుంట వెంకటేశ్వర్లు, నాగులవెలటూరు సర్పంచ్ షేక్ మస్తాన్, ఉపసర్పంచ్ తాళ్ళూరి కృష్ణయ్య, దౌపాటి సుందరయ్యనాయుడు, పెమ్మసాని వెంకటేశ్వర్లు, కూచి నరసయ్య, వేణు , దామినేని బాబు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూములు ఆక్రమించారంటూ ఫిర్యాదు



**చేజర్ల, ఆగస్ట్18,ప్రభాతవార్త:** చేజర్ల మండలం పెళ్ళేరులో సాగుచేసుకుంటున్న తమ పొలాన్ని భూస్వాములు ఆక్రమించుకున్నారంటూ పెళ్ళేరుకు చెందిన దళితులు చేజర్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. 30సంవత్స రాలుగా పెళ్ళేరులో తాము సాగుచేసుకుంటున్న పొలాల్లో భూస్వాములు అక్రమంగా దున్నేశారని బహుజన సమాజ్‌పార్టీ నాయకుడు నందా ఓబులేశు ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని భూస్వాములు తమకు ఎన్ని ఎకరాల పొలం ఉన్నా తిరిగి తమ పొలాలను ఆక్రమించుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## మా సస్పెన్షన్ చెల్లదు..

**నెల్లూరు ఆగష్టు 18 ప్రభాతవార్త-వైద్యం:** తెలుగుదేశం పార్టీ నుండి తమను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా నాయకత్వం చేసిన ప్రకటన చెల్లదని కంచి మల్లికార్జునరెడ్డి, శ్రీకొలను సుధీర్‌రెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ ససెన్షన్-సభ్యత్వం రద్దుల గురించి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెల్లగా కార్యకర్తలను సస్పెండ్ చేసే అధికారం...సభ్యత్వం రద్దు చేసే అధికారం జిల్లా నాయకుల పరిధిలోకి రాదని తేల్చిచెప్పిందన్నారు. ఆ విషయాలు పార్టీ అధిష్టానం మరియు క్రమశిక్షణా సంఘం పరిధిలోకి వస్తుందన్న అధిష్టానం మీరు యధావిధిగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనవచ్చని తెలియజేసిందని కంచి మల్లికార్జునరెడ్డి-శ్రీకొలను సుధీర్‌రెడ్డిలు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నెల్లూరు ఆర్‌డిఓను కలిసిన విఆర్వో సంఘనేతలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** నెల్లూరు ఆర్‌డిఓగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన మలోలను జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల (విఆర్వో) సంఘ ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని పినాకినీ గెస్ట్‌హౌస్‌లో విఆర్వోల సంఘ ప్రతినిధులు జిల్లా అధ్యక్షకార్యదర్శులైన పంటా అశోక్‌కుమార్‌రెడ్డి-దారా వెంకటరమణయ్యల నేతృత్వంలో కలవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో నెల్లూరు డివిజన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేంద్ర, నాగరాజు, విష్ణువర్ధన్, శ్రీహరి, అశోక్, కృష్ణారావు, ప్రసాద్, జగదీష్, నిఖిల్, మురళీకృష్ణ, అంకయ్య, అనిల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలపై అఘాయిత్యానికి పాల్పడిన వారి విడుదల అన్యాయం

**బిట్రగుంట, ఆగస్టు 18 ప్రభాతవార్త** గుజరాత్ రాష్ట్రంలో గోద్రా అల్లర్ల సందర్భంగా 14 మంది ముస్లిం కుటుంబ సభ్యుల్ని హత్య చేసిన దుర్మార్గుల్ని స్వాతంత్రం దినోత్సవం రోజున గుజరాత్ ప్రభుత్వం జైలు నుంచి విడిచిపెట్టడం దారుణమని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్.సురేష్‌బాబు విమర్శించారు. మండల కేంద్రమైన బోగోలులో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవాల సమయంలో గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం యావత్ భారతదేశాన్ని ఆశ్చర్యపరిచిందని ఈ నిర్ణయాన్ని లౌకికశక్తులు అందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన గడ్డ మీద ఇలాంటి ద్రోహులకు శిక్షలు కఠినం చేయకుండా విడుదల చేశారని ఆరోపించారు. ప్రధానమంత్రి ఎనిమిదేళ్ళ పాలనలో దళితులు, మైనార్టీలపై అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## చిన్నారికి ఆరోగ్యంకి 50 వేల ప్రసన్న ఆర్థిక సహాయం



**బుచ్చి ఆగష్టు 2 ప్రభాతవార్త** ఆచిన్నారి పుట్టుకతోనే అనారోగ్యవంతరాలు.....వెన్నుముక ఆపరేషన్ చేయం దే ఆబిడ్డ కనీసం కూర్చును కూడా కూర్చోలేదు....ఆతల్లిదండ్రులు చాలా నిరుపేదలు. ఈవిషయాన్ని ఎమ్మె ల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొని వచ్చారు.వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సుమారు 4 లక్షలు,తన సొంత నిధులు లక్షరూపాయాలు వెచ్చించి ఆబిడ్డకు ఆపరేషన్ చేయించాడు.ఈ సంఘటన మండలంలోని నాగమాంబాపురం హరిజనవాడలో చోటు చేసుకుంది. అలగల అంకయ్య-నిర్మల కుమార్తె అలగల పల్లవి చిన్నతనం నుండే వెన్నుపూస సమస్య ఆపరేషన్ చేయిం చకుంటే ఆబిడ్డ తమకు దక్కదు .ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చెలించిపోయి ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా 4 లక్షలు,తన సొంత నగదు లక్షరూపాయాలు వెచ్చించి ఆపరేషన్ చేయిం చా డు.గురువారం గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఆచిన్నారి ఇంటికి వెళ్లి మరో 50 వేల తన సొంత నగదు ఆకుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు.అబిడ్డ ఆరోగ్యం కోసం డాక్టర్లతో మాట్లాడతానని హామి ఇచ్చారు. బిడ్డ తల్లిదండ్రులు కన్నీటి పర్యంత ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట ఎంపిడిఒ నరసింహారావు,వైసిపినాయకులు జొన్నవాడదేవస్థానం చైర్మన్ పుట్టాసుబ్రమణ్యం నాయుడు, వల్లూరు రాఘవరెడ్డి,కత్తిమహేష్,సర్పంచ్ పెంచలయ్య,డాక్టర్ అల్లాబక్ష సచివాలయ సిబ్బంది, వాలింట ర్లున్నారు.

## పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాలేపాటి



**కావలి రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె పంచాయతీ కొండాయగారిపాళెం గ్రామంలో వేంచేసియున్న పోలేరమ్మ తిరునాళ్ళలో గురువారం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాలేపాటికి ఘనస్వాగతం పలికి దుశ్శా లువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మోర్ల వెంకట్రావు, నాయకులు ఉప్పాల మాలకొండయ్య, మోర్ల సురేష్‌గౌడ్, ప్రసాద్, అహ్మద్, రఫీ, కనకయ్య, గ్రామపెద్దలు, గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్స్‌లో పదోతరగతిలో 83 శాతం పాస్



**బుచ్చి ఆగష్టు 18 ప్రభాతవార్త** ఆత్మకూరు డివిజన్ పరిదిలోని బిసి హాస్టల్ విద్యార్దులు పదోతరగతి ఫలితా లలో 83 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెంలోని కోనేటిమిట్టన వు న్న బిసి బాలుర హాస్టల్‌ను ఆమె ఆకసి ్మకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో వంటను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఆమె విద్యార్దులను ప్రశ్నించారు.బాగా చదవాలని సూచించారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి విద్యార్దుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపుతున్నారని విద్యార్దులంతా బాగా చదివి ఉత్తమఫలితాలు సాధించాలని అన్నారు.విద్యార్దుల చెప్పిన సమాధానాలకు ఆమె సంతృప్తి వ్యక్తి చేసి వార్డన్ దయాకర్‌ని అభినందించారు.ఆయనకు పలు సూచనలు ఇచ్చారు.ట్యూటర్‌ని ఏర్పాటు చేయమని సూచించారు.ఈ సంవత్సరం నూరుశాతం ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.విద్యార్దులకు డాక్టర్లతో మాట్లాడి మెడికల్ చెకప్ చేయించమని అన్నారు.ఈకార్యక్రమంలో ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం



**కావలి రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 553 మార్కులు సాధించిన విద్యార్థిని రాయపాటి సోనియాకు 2 వేల 516 రూపాయలు, 519 మార్కులు సాధించిన సయ్యద్ హాఫీజ్ ఆలీకి 2 వేల 516 రూపాయలు, 506 మార్కులు సాధించిన చెన్నంశెట్టి శ్రీకాంత్‌కు 1516 రూపాయల నగదును పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.రమణారెడ్డి అందజేశారు. గణిత ఉపాధ్యాయులు ఫణి గతంలో గణితంలో ఎక్కువ మార్కులు వచ్చిన ముగ్గురు విద్యార్థులకు 3 వేల 500 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఎంసి కమిటీ చైర్మన్ గోళ్ళ అమరజ్యోతి, వైస్ చైర్మన్ సయ్యద్ ఘనీబాషా, ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, యం.వి.యన్.ప్రసాద్‌రావు,ఉపాధ్యాయులు హయ్యూల్ హయ్యూమ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందుకుమార్ మృతికి కారకులైన ఉపాధ్యాయుల్ని ఉరి తీయాలి




**కావలి, ఆగస్టు 18 ప్రభాతవార్త** రాజస్థాన్ రాష్ట్రంలో జాలూరు జిల్లాలో సరస్వతి శిక్ష అభియాన్ పాఠశాలలో చదువుతున్న దళిత విద్యార్థి మేగవల్ ఇందుకుమార్ మృతికి కారకులైన ఉపాధ్యాయుల్ని ఉరితీయాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. కా వలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో గురువారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చేవూరు కిరణ్‌మాదిగ్, మండల అధ్యక్షులు ఏసురత్నం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా నాయకురాలు చింతగుంట సుశీల, ఆర్టిస్ట్ పేముల విజయ్, రాజ్‌కుమార్‌లు పాల్గొని మాట్లాడారు. దాహంతో తెలియక అగ్రవర్ణాల కుండలో నీరు తీసుకున్నందుకు ఉపాధ్యాయులు కొట్టి చంపారని వారు దుయ్యబట్టారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండాలంటే ఈ ఉపాధ్యాయుల్ని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండినా ఇంకా దళితులపై వివక్షత కొనసాగుతుందన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో జాలూర్ జిల్లాలో సరస్వతి శిక్ష అభియాన్ స్కూలులో విద్యార్థులు తాగే మంచినీటి దగ్గర కూడా రెండు కుండల విధానం కొనసాగడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంఘటనపై నిరసనలు కొనసాగుతున్నా ఇంత వరకు ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటనలను ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ్ పిలుపు మేరకు శుక్రవారం నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి ఎస్సీ,ఎస్టీ, బిసి, ప్రజాసంఘాల నాయకులు మద్దతు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు.

## సోషల్ మీడియా పట్ల అప్రమత్తత అవసరం



**కోవూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త :** పాఠశాలలో చదువుకునే విద్యార్థినులు సోషల్ మీడియా పట్ల ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందు సాగాలని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో గురువారం విద్యార్థినులకు సోషల్ మీడియా సెల్‌ఫోన్, తదితర అంశాలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా ప్రారంభం నుంచి సెల్‌ఫోన్ల వినియోగం మరింత ఎక్కువైందన్నారు. వాస్తవంగా సెల్‌ఫోన్‌ను సెల్‌ఫోన్‌లాగా కాకుండా సోషల్ మీడియా అయిన ట్విట్టర్ , ఫేస్‌బుక్ తదితర అంశాల జోలికి వెళ్లడంతో పరిస్థితి పట్టు తప్పిందనానరు. ప్రధానంగా ఈ వయస్సులో విద్యార్థులు ప్రేమ అనే వ్యామోహంకు పోకుండా చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇటీవల కాలంలో 10వ తరగతి చదివే ఓ విద్యార్థిని సోషల్ మీడియా పట్ల ఆకర్షితులై ప్రేమ వ్యామోహంతో మోసపోయి చివరికి బలవన్మరణం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థినులు ఒక పట్టుదలతో ముందుకు సాగాలనే ధ్యేయంతో చదవాలని పిలుపునిచ్చారు. ఏ విద్యార్థినికైనా ఈవిటీజింగ్, తదిత వాటికి పాల్పడిన వారిపై వెంటనే మహిళా పోలీస్ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువే కీలకమని , చక్కగా చదువుకుని వేరే వ్యవహారాల జోలికి పోకుండా అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహామూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## జగనన్న గోరుముద్ద పథకం సద్వినియోగం



**కోవూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద పథకం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని మండల విద్యా శాఖ అధికారి రహీమ్ తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానిన గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రభుత్వం ఇచ్చిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. అదే సమయంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. పాఠశాలకు హాజరైన ప్రతి విద్యార్థికి కూడా టైం టేబుల్‌లో నిర్దేధశించిన వేళల్లో కోడిగుడ్లు, చిక్కీలు తప్పక అందజేయాలన్నారు. విద్యార్థులు కూడా వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసు కోవాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు కూడా భోజనాన్ని శుచిగా, శుభ్రతగా చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహామూర్తి, తిరుపాలే, ఉపాధ్యాయులు ఉన్నారు.

## లబ్దిదారులు పూర్తిస్థాయిలో సహకరించాలి



**కోవూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త :** జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేందుకు లబ్దిదారులు పూర్తిస్థాయిలో సహకరించాలని సివిల్ స్లయిస్ విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ సుధాకర్ తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ బీసీ జగనన్న కాలనీలో నిర్మాణం సాగుతున్న పలు గృహాలను గురువారం ఆయన స్వయంగా పరిశీలించి లబ్దిదారులతో కూడా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలోనే ఈ కాలనీలో 34 గృహాలు మంజూరు కాగా అందులో 30 నిర్మాణాలు పూర్తయి, 4 గృహాలు మాత్రం ప్రస్తుతం బేస్‌మెంట్ దశలో ఉన్నాయన్నారు. ఇవి కూడా సకాలంలో పూర్తిచేసేలా లబ్దిదారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. త్వరలో ఈ కాలనీని జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పరిశీలన చేయనున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ అశోక్ కుమార్ సింగ్ తదితరులు ఉన్నారు.

## జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతకు టోపీ



**కోవూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త** : ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పులు, తొలగింపులు పట్ల బూత్ కన్వీనర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం బూత్ కమిటీ కన్వీనర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ కన్వీనర్ వారి వారి పరిధిలో మృతిచెందిన వారి వివరాలు, గ్రామంలో లేనివారి వివరాలు ప్రత్యేకంగా ఒక రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి బూత్ కన్వీనర్ ఓటర్లలో అవగాహన కల్పించి ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలనానరు. అదేవిధంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాల గూర్చి కూడా ప్రజల్లో అవగాహన పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రా యుధంతో సమానమని, దీనిని దృష్టిలో పెట్టుకని కీలకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లారెడ్డి సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి , కృష్ణచైతన్య, బాల రవి,ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, వెంకటేశ్వర్లు, శ్యామ్, గోవిందు, బెల్లంకొండ విజయ్‌కుమార్, నాగరాజు, ప్రసాద్,జహంగీర్, నాగేశ్వరరావు,తదితరులు ఉన్నారు.

**జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతకు టోపీ** రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో మరోసారి నిరుద్యోగ యువతను మోసం చేసే పనిలో పడిందని, ఇప్పటికే వారిని వలంటీర్ల పేరుతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి మీడియాతో ఆయన మాట్లాడుతూ సచివాలయంలో ఉన్న ఉద్యోగుల విషయంలో కూడా భద్రత, విశ్వసనీయత లేదన్నారు. అదేవిధంగా ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ అని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి 2020లో అసలు పట్టించుకోలేదన్నారు. ఈ ఏడాది కూడా జూన్‌లో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం ఎంత వరకు సబబు అన్నారు. గ్రూప్-1 పరీక్షలో అవకతవకలపై విచారణకు కోర్టు ఆదేశించినందున ఉద్యోగ క్యాలెండర్ ఇవ్వడం వలన ఈ సమస్య నుంచి నిరుద్యోగ దృష్టి మరలించడానికే ప్రభుత్వం దీనిని విడుదల చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంలో మరోసారి పునరాలోచించాలన్నారు.

## చుక్కలభూముల క్రమబద్ధీకరణకు ప్రత్యేక గ్రీవెన్‌సెల్

**జలదంకి, ఆగస్టు18, ప్రభాతవార్త:** చుక్కల భూముల క్రమబద్ధీకరణకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటుచేస్తున్నట్లు తహసిల్దార్ శీతామహాలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 20తేది ఉదయం నుంచి సాయంత్రం వరకు స్తానిక కారాలయంలో సిర్వహిస్తున్నట్లు తెలిపారు.చుక్కల భూముల క్రమబద్ధీకరణకు,సిషేదిత భూములజాబితానుంచి సర్వేనంబర్ల తొలగింపుకు ధరఖాస్తుచేసుకున్న మండలంలోని భూయజమానులు ఆరోజు కార్యాలయానికి తరలిరావాలని ఆమె కోరారు.అలాగే సంబందిత ఆదారాలు వెంటతీసుకొని తీసుకురావాలని తహసిల్దార్ సూచించారు.గ్రామ రెవిన్యూ అధికారలు దీనిపై ప్రత్యేక శ్రద్ద వహించి ధరఖాస్తుల జాబితాను ఆయా సచివాలయాలలో ప్రచురించి ధరఖాస్తుదారు లైన రైతులు ప్రత్యేక గ్రీవెన్సుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

**కోవూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని వారి వారి పరిధిలో నిర్మాణంలో ఉన్న గృహాలు మరింత వేగవంతం అయ్యేలా దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిఅన్నారు. కోవూరు మండలంలోని 16 సచివాలయాల్లో పని చేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ అసిస్టెంట్ వారి వారి పరిధిలో ఇంకా ప్రారంభం కాని గృహాలను గుర్తించి లబ్దిదారుల్లో అవగాహన పెచడమే కాకుండా ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకునేలా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చిన వేళలను పాటిస్తూ వారికి కేటాయించిన విధులను నిర్వ హించాలని సూచించారు. ఇ ంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ కల్పన, ఇ ంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.



**దస్తావేజు పోయినది**

నా క్లయింటు కావలి సుబ్రమణ్యం, తండ్రి యానదయ్య ఇచ్చిన సంజాయిషీ మేరకు నా క్లయింటు స్థలము యొక్క లింకు డాక్యుమెంట్ నెం.672/ 1994, బుచ్చిరెడ్డిపాళెం, బస్టాండు వద్ద జెరాక్స్ సెంటర్ నందు పోయినది. ఎవరికైనా ఈ డాక్యుమెంట్ దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

కావలి సుబ్రమణ్యం
సెల్ నెం. 8121573168

సం/- ఐ.నరసింహారావు B.A., B.L
అడ్వకేట్ & నోటరీ
సెల్ నెం. 9848414967

## విషజ్వరాలతో విలయ తాండవం



**నెల్లూరు ఆగస్టు 18, ప్రభాతవార్త-వైద్యం** రెండు ఏళ్ళు కరోనాతో ప్రజలు విలవిలలాడితే, ప్రస్తుతం నగరంలో విషజ్వరాలు విలయతాండవం చేస్తున్నాయని తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక.అనూరాధ అన్నారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పడి దాదాపు ఏడునెలలు పూర్తి అవుతున్నప్పటికీ పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా లేదన్నారు. అందువల్ల గతంలో కరోనా ఏ విధంగా ఇంటిని ఏ విధంగా బాధపెట్టిందో విషజ్వరాలు అదే తరహాలో బాధపెడుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తంచేసింది. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులతో ప్రతి ఇంటిలో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తంచేసింది. విషజ్వరాలతో నగర ప్రజలు విలవిల లాడుతున్నారని, దీంతో నగరంలోని ప్రతి వైద్యశాల రోగులతో నిండిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇందుకు ప్రధాన కారణం కార్పొరేషన్ పనితీరు సక్రమంగా లేకపోవడం వల్ల పక్కా ప్రణాళికను రూపొందించకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా కార్పొరేషన్‌లో అత్యవసర సమావేశం నిర్వహించనీయకపోవడం శోచనీయమన్నారు. వర్షాకాలం వస్తుంది, సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో పలుమార్లు వినతిపత్రాలు అందిచామని ఆమె గుర్తుచేశారు. డ్రైనేజీ కాలువలను శుభ్రపరచకపోవడం, కలుషిత నీరు సరఫరా చేయడం వల్లనే ప్రజలు ఈ వ్యాధుల బారినపడుతున్నారన్నారు. కార్పొరేషన్ సమావేశాలు నిర్వహిస్తె ప్రతిపక్షం లేకపోయినా ప్రతిపక్షం వాళ్ళే ఆరోపణలు చేసుకోవడం వ్యక్తి దూషణలు చేసుకుంటు న్నారన్నారు. ప్రజలు ఒట్లేసి గెలిపించింది సేవ చేసేందుకేనని అధికారం చేజిక్కించుకున్న అనంతనరం ప్రజాసేవ విస్మరించి వారు వ్యక్తి ధూషణలకు దిగడం సభా మర్యాదలను పాటించకపోవడం దారుణమన్నారు. టీడీపీ హయాంలో అబ్దుల్‌అజీజ్ మేయర్‌గా కార్పొరేషన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమీక్షలు నిర్వహించడం, పక్కా ప్రణాళికలు రూపొందిచండం, శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టడం లాంటివి ఎన్నో చేశామన్నారు. ప్రస్తుత పాలకవర్గ హయాంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు సమీక్షా సమావేశాలు నిర్వహించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు, పాలకవర్గం స్పందించి విషజ్వరాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పాలకవర్గం స్పందించి చర్యలు తీసుకోకపోతే అబ్దుల్‌అజీజ్ ఆధ్వర్యంలో భారీఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించింది. ఈ సమావేశంలో బాలకృష్ణచౌదరి, నెల్లూరు.మురళీ, శ్రీదేవి, సుశీలమ్మ, మంగమ్మ, నారా.శ్రీనివాసులు, సాభిర్‌ఖాన్, నౌషాద్, కెసి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో 11 డివిజన్లకు అధ్యక్షుల ఎంపిక పూర్తి




**నెల్లూరు,ఆగస్టు18 ప్రభాతవార్త-విద్య** పార్టీని బలోపేతం చేయటంలో భాగంగా తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని 11 డివిజన్లకు నూతన అధ్యక్షులతోపాటూ డివిజన్ కమిటీలను ఎంపిక చేయటం జరిగిందని జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక జేనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నగరంలోని 15వ డివిజన్ అధ్యక్షునిగా పి.సాయితేజతోపాటూ 22మంది సభ్యులతో కమిటీని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. 11వ డివిజన్ అధ్యక్షులుగా దాసరి వెంకట్రావ్, 33వ డివిజన్ అధ్యక్షుడిగా కలాయి మనిష,50వ డివిజన్ అధ్యక్షునిగా పృధ్వీ అలెక్, 34వ డివిజన్ అధ్యక్ష్యునిగా చెందేటి శ్రీనివాసులు, 49వ డివిజన్ అధ్యక్షునిగా ఆర్.హరిబాబు, 3వ డివిజన్ అధ్యక్షునిగా బత్తల శ్రీకాంత్, 5వ డివిజన్ అధ్యక్షునిగా వావిళ్ల వినయ్ కుమార్, 54వ డివిజన్ అధ్యక్షునిగా షేక్.సుత్తాన్ బాషా, 51 డివిజన్ అధ్యక్షునిగా గజరాజ శాంతికళ, 29వ డివిజన్ అధ్యక్షునిగా షేక్.ఖలీల్ లను ఎంపిక చేశామన్నారు. నగరంలోని 54 డివిజన్లలో 11 డివిజన్లకు కమిటీలను, అధ్యక్ష్య కార్యదర్శులను ఎంపికచేశామని, రానున్న రోజుల్లో మిగిలిన డివిజన్లకు ఎంపికలను పూర్తిచేయనున్నామన్నారు.ప్రస్తుతం ప్రకటించిన డివిజన్లలలో జనసేన నాయకులు, కార్యకర్తలు ఎవ్వైనా కార్యక్రమం చేయదలచిన డివిజన్ కమిటీనీ తప్పక సంప్రదిం కలిసి కార్యక్రమాలు చేసుకోవా లన్నారు.కార్పొరేషన్ పరిధిలో పార్టీ గెలెపే లక్ష్యంగా నూతన కమిటీ అధ్యక్షులు విధులు నిర్వహించాలని కోరారు. తమ పార్టీకి ప్రస్తుతం బలమైన వ్యవస్థ ఉందని, వ్యవస్థను ప్రోత్సహించే వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పార్టీ అధినేత నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలన్నారు.పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నాగరాజు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరపురంలో ఇళ్లను వెంటనే ఇవ్వాలి



**నెల్లూరు ఆగస్టు 18, ప్రభాతవార్త-వైద్యం** వెంకటేశ్వపురంలో కట్టిన ఇళ్ళను వెంటనే నిరుపేదలైన లబ్దిదారులకు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశాడు. గురువారం నగరంలోని 54వ డివిజను పరిధిలోని భగత్‌సింగ్ కాలనీ, సిపిఎం సెంటర్, ఇస్లాంపేట తదితర ప్రాంతాల్లో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడూ మాజీమంత్రి అనిల్ చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను స్థానికులకు వివరించారు. ఇంటింటికి వెళ్ళి నిత్యావసర ధరలు స్థానికులతో మాట్లాడుతున్న సమయంలో వారు ధరల పెరుగుదల గురించి వివరిస్తుండగా తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గిస్తామని వారికి చెప్పారు. నగరంలో విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతుంటే కార్పొరేషన్ కౌన్సిల్, అనిల్‌గా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయిందని, సైడు కాలువలో పేరుపోయిన చెత్తని తొలగించక పోవడంతో దోమలు విజృంభిస్తున్నాయని వెల్లడించారు. చెత్తను తొలగించలేని స్థితిలో కార్పొరేషన్ ఉందన్నారు. దోమల నియంత్రణపై కార్పొరేషన్ అధికారులు సమీక్షలు నిర్వహించాల్సిన అనిల్‌కుమార్ వారంలో మూడు రోజులు చెన్నైలో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడని ఆరోపించాడు. ఆయనకు ఓట్లు వేసినందుకు ప్రజలు మాత్రం నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశాడు. ఇలాంటి దిక్కుమాలిన ప్రభుత్వాన్ని, పనికిమాలిన ఎమ్మెల్యేని గతంలో ఎన్నడూ చూడలేదని విమర్శించాడు. త్వరలోనే విషజ్వరాలపై యుద్ధం చేస్తామని, అనిల్ కళ్ళు తెరిపిస్తామని ఆయన స్పష్టంచేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జహీర్, కువ్వారపు.బాలాజీ, కృష్ణ, బాదుల్లా, గోరా, అతు తదితరులు పాల్గొన్నారు.